# కాంగ్రెస్ గెలిస్తే కర్ణాటక దుస్థితి

■ **ముథోల్ అభ్యర్థి, ఎమ్మెల్యే విఠల్ రెడ్డి**



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

కుంటాల, అక్టోబర్ 28 : కాంగ్రెస్ ను నమ్మితే కర్ణాటక దుస్థితే ఎదురవుతుందని ముథోల్ బీఆర్ ఎస్ అభ్యర్థి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి. విఠల్ రెడ్డి శనివారం మరోసారి కుంటాల మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పెంచికల్‌పాడ్ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను, పదేళ్లకాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఓట్లు అడిగారు. పలు వీధుల్లో రోడ్ షో నిర్వహించారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక ప్రభుత్వ పథకం కింద లబ్ధి అందుతున్నదని మరోసారి కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. మ్యానిఫెస్టోలో పొందుపరిచిన రైతుబంధు పెంపు, ఆసరా పింఛన్ల పెంపు, రూ. 400ల కే వంట గ్యాస్, సౌభాగ్య లక్ష్మీ పథకంలో భాగంగా బీపీఎల్ కుటుంబాల మహిళలకు నెలకు రూ. 3 వేలు గౌరవ భృతి, రేషన్ కార్డుపై సన్నబియ్యం, కుటుంబానికి రూ. 5 లక్షల బీమా, కేసీఆర్ ఆరోగ్య రక్ష పేరుతో అర్హులైన పౌరులందరికి, రూ. 15 లక్షల ఆరోగ్య శ్రీ బీమా తదితర పథకాల గురించి ఓటర్లకు వివరిస్తూ గడపగడపకూ తిరిగారు. గ్రామంలోని పలువురు దివ్యాంగులను కలిసి ఓటును అభ్యర్థించారు. పార్టీ అధికారంలోకి వస్తే వారికి పెరిగే పెన్షన్ గురించి వివరించారు. కాంగ్రెస్ యొక్క ఆరు గ్యారంటీల మ్యానిఫెస్టో వట్టి నీట మూటని ,ప్రలోభాలకు లోనుకావద్దని కోరారు. బీజేపీ అసత్య ప్రచారాలకు యువత మోసపోవద్దని అన్నారు. కుంటాల జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, దేవాలయాలకు అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేశారని, అలాగే పేదలు అనారోగ్యంతో ఆసుపత్రుల పాలైతే ముఖ్యమంత్రి సహాయనిధి ఇప్పించడం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. విఠాపూర్, వెంకూర్‌లో ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. విఠాపూర్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, మ్యానిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మరోసారి కారు గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తు, పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు దశరథ్, పాక్స్ చైర్మన్ గజ్జారాం, రైతు బంధు సమితి అధ్యక్షుడు శంకర్ గౌడ్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ముజిగే ప్రవీణ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖదీర్, నర్సాపూర్ (జి) మండల కన్వీనర్ పాపెన్ రాజేశ్వర్, ఆత్మ మాజీ చైర్మన్ సవ్వి అశోక్ రెడ్డి, భారత జాగృతి మండలాధ్యక్షుడు బోగ లక్ష్మణ్, విఠాపూర్ గ్రామ సర్పంచ్ లక్ష్మీరమేష్, పెంచికల్ పాడ్ ఉప సర్పంచ్ గుద్దేటి కిష్టయ్య, సీనియర్ నాయకులు విలాస్ గాదేవార్, చంద్రకాంత్ రమణ గౌడ్, హైమద్ పాషా, దొనికెన వెంకటేశ్, అహ్మద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొంతల పోశెట్టి, గైని సాయికుమార్, మండల పార్టీ ఉపాధ్యక్షులు మనోహర్, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పెద్దింటి ఇంద్రా రెడ్డి, రమేశ్, ఉమ్మశ్రీధర్, శివకుమార్, సబ్బిడి గజేందర్, రాకేశ్, శ్రీకర్ రెడ్డి, గౌనె గజ్జారాం, గోపీ గౌడ్, పురుషోత్తం, రజనీకాంత్, సుదర్శన్ రెడ్డి, సంతోష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

**పార్టీలో పలువురి చేరిక**

మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తున్న పర్యటించిన ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జి. విఠల్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. విఠాపూర్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకుడు లక్ష్మణ్‌ను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెంచికల్‌పాడ్‌లో గంగారెడ్డి గడ్డం, జై కిషన్ సీతారాం పటేల్, గంగాధర్, సృజన్, రాకేశ్, నరేశ్, రమేశ్, లస్మన్న, సాయి తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్యకర్తలు టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

# బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

సారంగాపూర్, అక్టోబర్ 28: మండలంలోని ధని గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గుర్రం శేఖర్ తల్లి గంగవ్వ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, రాష్ట్ర అటవీ, పర్యావరణ,న్యాయ, దేవాదాయ శాఖల మాత్యులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరార్శించారు. బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జి అల్లోల మురళీధర్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ నల్లా వెంకట్‌రాంరెడ్డి, ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కొత్తపెల్లి మాధవరావు, ఆడెల్లి ఆలయ కమిటీ చైర్మన్ అయిటి చందు, ఎంపీటీసీలు జారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

**సోన్‌లో పలువురికి..**

సోన్, అక్టోబర్ 28: సోన్ మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబసభ్యులను రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి శనివారం సాయంత్రం పరామర్శించారు. సోన్‌లో బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని కుటుంబసభ్యులకు సానుభూతిని తెలియజేశారు. బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి వీ సత్యనారాయణగౌడ్, జడ్పీటీసీ జీవన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ టి.వినోద్, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ మోహినొద్దీన్, నాయకులు దాసరి శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, కాంతయ్య, లింక బుచ్చన్న, ప్రదీప్, ప్రసాద్, శానం గంగాధర్, గ్రామస్తులు, తదితరులున్నారు.



కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

# కుమ్రం భీం ఆశయసాధనకు కృషి చేయాలి

■ **ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్**

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 28: కుమ్రం భీం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కుమ్రం భీం 83వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని బస్టాండ్ ఎదుట గల కుమ్రం భీం విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజాయితీగా, నిస్వార్థంగా ఆదివాసుల అభ్యున్నతికి పోరాడి తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుడు కుమ్రం భీం అని అన్నారు. జల్ జంగల్ జమీన్ కోసం కుమ్రం భీం చేసిన పోరాటం మర్చిపోలేనిదని, పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూఆయన ఆశయ సాధనకు పాటు పడాలని అన్నారు. ఇప్పటికీ కొన్ని ఆదివాసీ తెగలు వెనుకబడి ఉన్నాయని, వారి అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో అటవీ ప్రాంతంలో ఉన్న ఆదివాసులకు ఓటు హక్కు కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ కచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధికారులు, ఆదివాసీ నాయకులు రామ్ కిషన్, కృష్ణ పాల్గొన్నారు.

# పారదర్శకంగా నిర్వహించాలి

■ **నిర్మల్ కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

నిర్మల్ టౌన్, అక్టోబర్ 28: ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో విధులు నిర్వహించే అధికారులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అక్రమ డబ్బుల రవాణా, మద్యంపై నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, పట్టుబడ్డ సొమ్మును విచారణ జరిపి ఆధారాలుంటే అప్పజెప్పాలని లేకుంటే కలెక్టర్ కార్యాలయంలో సీజ్‌చేయాల్సి ఉంటుందని తెలిపారు. వచ్చే నెల 3 నుంచి ఎన్నికల నామినేషన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీల బహిరంగ సభలు, ప్రచారాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అభ్యర్థుల ఖర్చుపై కూడా నిఘా ఉండాలని కోరారు. అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న భక్తులు

## రూ. 2.56 లక్షల విరాళం

బాసర, అక్టోబరు 28 : బాసర సరస్వతీ అమ్మవారికి శనివారం ఓ భక్తుడు రూ. 2 . 56లక్షల విరాళాన్ని కానుకగా అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన గనిమినేని రాకేశ్ తన కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహంతో ఉన్నతస్థాయిలో ఉద్యోగం చేస్తున్నానని అమ్మవారి ఆశీర్వాదం పరిపూర్ణ వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నాడు.

# నగదు పట్టివేత



పోలీసులకు పట్టుబడ్డ నగదు

బాసర, సెప్టెంబరు 28: మండల కేంద్రం బాసర చెక్‌పోస్టు వద్ద శనివారం రూ. 3.65 లక్షలు పట్టుకున్నట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు. వివరాల ప్రకారం.. గోదావరి బ్రిడ్జి వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక వాహనంలో ముగ్గురు డబ్బును తరలిస్తుండగా ఎటువంటి ఆధారాలు చూపక పోవడంతో సీజ్ చేసినట్లుగా పేర్కొన్నారు.

# ఓటింగ్‌శాతాన్ని పెంచేందుకే 'స్వీప్'



రత్నాపూర్‌కాండ్లీలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

■ **నిర్మల్ నోడల్ అధికారి విజయలక్ష్మి**

సోన్, అక్టోబర్ 28: నిర్మల్ జిల్లాలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా నోడల్ అధికారి, డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. శనివారం నిర్మల్ మండలంలోని రత్నాపూర్‌కాండ్లీ గ్రామంలోని స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఐకేపీ మహిళా సంఘాలు, విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య, ఏపీవో తుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానిస్తున్న అనిల్ జాదవ్

# బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

తలమడుగు, అక్టోబర్ 28 : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీజేపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు బీజేపీ నాయకులు నాయిని నవీన్ అన్నారు. శనివారం బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నాయిని నవీన్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు పార్టీలో చేరారు. వారికి అనిల్ జాదవ్ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తొట వెంకటేశ్, నాయకులు కేదారేశ్వర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రమాకాంత్, అబ్దుల్లా, కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, శాస్త్రి, నరేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.